# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 260 | హైదరాబాద్ | శుక్రవారం | 03- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## 14నుంచే రైతు భరోసా పంపిణీ

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



**హైదరాబాద్,జనవరి2ప్రజాక్షేత్రం:**

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రి వర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉప సంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మిగతా 2లో..

## సిఎంఆర్ కాలేజీ హస్టల్‌లో రహస్య చిత్రీకరణ

- విద్యార్థుల ఆందోళనపై మహిళా కమిషన్ స్పందన
- సుమోటాగా కేసు నమోదు... నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు ఆదేశం
- వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్



**హైదరాబాద్,జనవరి2ప్రజాక్షేత్రం:**

మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. కళాశాలల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థునులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం మిగతా 2లో..

## నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్‌కుమార్

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**


రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా మిగతా 2లో...




## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

- ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

2లో



## ఖజానాను ఖాళీ చేసిన బిఆర్ఎస్

- ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది
- పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం



2లో

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

- దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్,జనవరి2ప్రజాక్షేత్రం:**

తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో మిగతా 2లో...

## రైతు భరోసాపై షరతులా..?

- సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

**హైదరాబాద్, జనవరి 2ప్రజాక్షేత్రం:**

రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. మిగతా 2లో...



## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా మిగతా 2లో...

# మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

- నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని కబ్జా చేసే వారిని ఎవరిని వదిలిపెట్టం
- రాజ్ గోపాల్ రెడ్డి చుట్టమైన ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు తీసుకోండి
- ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి ఫోన్ అన్ని మండల కేంద్రాలలో భూకబ్జాలపై స్పెషల్ డ్రైవ్ పెట్టండి
- రెవిన్యూ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు జనవరి 2(ప్రజాక్షేత్రం):**

మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాన్ని ఒకే చోట నిర్మించేలా, విద్యా సంస్థలన్నీ ఒకే ప్రాంగణంలో ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని... ఆయా మండల కేంద్రాలలో ఎంత ప్రభుత్వం భూమి ఉన్నదో సర్వే చేసి పొజిషన్ తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, వాటిని గుర్తించి రికవరీ చేయాలని అవసరమైతే వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. ఇప్పటినుండి ఏ ఒక్కరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదని కబ్జా చేసేవారు మా పార్టీవారైనా చివరికి నా చుట్టమైన వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఎమ్మార్వో ఎం నరేందర్, చండూరు మున్సిపల్ కమిషనర్ లు అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్‌కుమార్

మెదటిపేజీ తరువాయి

కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

## ఖజానాను ఖాళీ చేసిన బిఆర్ఎస్

**సిద్దిపేట,జనవరి2ప్రజాక్షేత్రం:**

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

మెదటిపేజీ తరువాయి

భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ÷-లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు

మెదటిపేజీ తరువాయి

పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్య క్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటు న్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది.

చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మ్మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

## 14నుంచే రైతు భరోసా పంపిణీ

మెదటిపేజీ తరువాయి

మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## సిఎంఆర్ కాలేజీ హాస్టల్‌లో రహస్య చిత్రీకరణ

మెదటిపేజీ తరువాయి

తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

**హైదరాబాద్,జనవరి2ప్రజాక్షేత్రం:**

కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ర్అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

# రైతు భరోసాపై షరతులా..?

మెదటిపేజీ తరువాయి

రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతు లంద రికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురు వారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దర ఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు.

రైతుల ను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీ శారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడు కున్నా రని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నా రని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టు బడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నద ని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమ లు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తే శారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసర ం ఉందని అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్య కర్తలకు మార్గనిర్దేశం చేశారు.

ప్రజా సమస్య లను ఎప్పటి కప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నా రు. ముఖ్యం గా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్య క్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసు కెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగ నున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాల ని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్, హెూంగార్డుపై సస్పెన్షన్ వేటు

**సూర్యాపేట, జనవరి 02(ప్రజాక్షేత్రం):**

వసూళ్ల పంపకాల విషయంలో గొడవ పడిన ఇద్దు పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈనెల 25వ తేదీన ఓ వ్యక్తి నుండి వచ్చిన కాల్‌కు హాజరైనప్పుడు ఇద్దరూ ఆ మొత్తాన్ని పొందారు. వారు పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌లోని కాలర్ నివాసానికి చేరుకుని సమస్యను పరిష్కరించారు. సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో, రవినాయక్, శ్రీనివాస్‌లు క్లెయిమ్ చేసినట్లు కాల్ చేసిన వ్యక్తి 'గుడ్‌విల్'గా రూ. 1500 ఇచ్చాడు. దీంతో వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆ మొత్తాన్ని సమానంగా పంచుకోవాలని గొడవకు దిగారు. రూ.1500లో రూ.500 మాత్రమే ఇస్తానని రవినాయక్, శ్రీనివాస్ కు ఆఫర్ చేసినట్లు సమాచారం. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన శ్రీనివాస్ డబ్బును సమానంగా పంచాలని పట్టుబట్టడంతో పోలీస్ స్టేషన్‌లో వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఘర్షణకు దిగిన




కానిస్టేబుల్, హెూంగార్డును సహచరులు శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన బయటకి రావడంతో సీరియస్‌గా తీసుకున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ విచారణ జరిపి కానిస్టేబుల్ రవినాయక్, హెూంగార్డు శ్రీనివాస్‌లను సస్పెండ్ చేశారు.

## పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి జనవరి 02(ప్రజాక్షేత్రం):**



వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించా రు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో రహదారుల విస్తరణ పెండింగ్ పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల అధికా రులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పానగల్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, సహా మిగతా పెండింగ్ రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సీతారామస్వామి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

శుక్రవారం 03 జనవరి 2024

# సర్కార్ బడులోనే సక్కనైన చదువు

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ తరగతులు
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే అన్నారు
- విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**నవాబ్ పేట్ జనవరి 02(ప్రజాక్షేత్రం):**

నవపేట్ మండలంలో పులుమామిడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల తరహాలో విద్యావకాశాలు కల్పించే లక్ష్యంతో చేవెళ్ల శాసనసభ్యులు కలే యాదయ్య పని చేస్తానని ఆయన అన్నారు. మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి, డిజిటల్ తరగతి గదులను మరియు ప్రొజెక్టర్ తరగతి గదులను ప్రారంభించి విద్యార్థులంచే నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం విద్యార్థులని విద్యార్థులకు బెల్ట్, టైల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి అద్భుతమైన డిజిటల్ క్లాసులను వినియోగించుకోవాలి అన్ని రంగాల్లో ముందుండాలి రానున్న ముందు రోజుల్లో ఉన్నతమైన శిఖరాలకు మీరు చేరుకోవాలని కోరుకుంటున్నానని మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు. వారికి మంచి పేరు తీసుకువచ్చేలాగున మీరు చక్కగా చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆయన వాళ్లకు సూచించారు. అక్కడ ఉన్న పాఠశాల బృందానికి కూడా ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాలని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల సంబరాలు

- పలుగుట్ట గ్రామంలో రెపరెపలాడిన ఎర్రజెండా
- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల జనవరి 02(ప్రజాక్షేత్రం):**

గురువారం చేవెళ్ల మండలంలోని పలుగుట్ట గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి పెంటయ్య అధ్యక్షతన నూతన సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. రామస్వామి హాజరై సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 100 వసంతాలు పూర్తి చేసుకున్న ఒకే ఒక్క పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది కమ్యూనిస్టులు అమరులు అయ్యారని జైలల్లో జీవిత కాలం గడిపారని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని ఆ రోజుల్లోనే కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి 44 రకాల చట్టాలను తీసుకొచ్చిన ఘనత ఒక్క ఎర్రజెండాకే దక్కుతుందని తెలిపారు, నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజాకళ్లను భూస్వాములను తరిమికొట్టిన గొప్ప చరిత్ర గల పార్టీ ఏదైనా ఉందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో పెద్దన్న పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి సిపిఐ పార్టీ దోహదపడిందని తెలిపారు. గ్రామాలలో ప్రజా సంఘాల నిర్మాణం జరగాలని ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క ఘనతను చాటాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్ బి కేయూ జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య బాబురావు మండల ఐఐటీయూసీ నాయకుడు యాదగిరి మండల మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఆశ వర్కర్లు మీనాక్షి కళావతి పద్మ రఘు సత్తయ్య యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ యువ నాయకులు పృథ్వీరాజ్ ఫైర్

- సంవత్సరాలు మారినా కానీ విద్యార్థుల సమస్యలు మాత్రం మారవు
- విద్యార్థి మృతికి కారణాలు అవసరం లేదా, ఇంకెన్ని రోజులు విచారణ చేస్తారు?
- ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా?
- ఒక అమ్మాయిని కాపాడలేని హాస్పత్రులు ఉండేం లాభం?
- ఇంకా ఎంతమంది విద్యార్థులు బలి కావాలి?
- శైలజ / శ్రావ్య మృతి పై నిలదిస్తున్న విద్యార్థి,ప్రజా సంఘాలు

**చేవెళ్ల, జనవరి 02(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు కనికరం లేని ప్రభుత్వానికి ఇంకా ఎలా తెలియపరచాలి. విద్యార్థులు చనిపోతున్నారు అని తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం మొన్నటికి మొన్న ఎల్.ఎల్.బి చదువుతున్నటువంటి విద్యార్థి శ్రావ్యని అనుమానస్పర్ధంతో మృతి చెందింది న్యాయవాదులుగా చదువుకున్న విద్యార్థులకు రక్షణ లేకపోతే ఈ ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత, దానిపై ప్రభుత్వం ఇటువంటి స్పందన ఎందుకు ఇవ్వడం లేదు? ఎందుకు పట్టించుకోవడం లేదు? శ్రావ్య అనే అమ్మాయి ఆదివారం రోజు ఆఫీస్ కి రమ్మని పిలిచి తర్వాత చూస్తే అమ్మాయి చనిపోయి ఉంది దానికి కారకులు ఎవరు దీనికి ప్రభుత్వం సమాధానం ఇవ్వలేని పరిస్థితి కనబడుతుంది, వాళ్ల కుటుంబానికి న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ పోరాటం ఆగదు. ఒకవైపు విద్యా వ్యవస్థకు న్యాయం చేస్తున్నామంటూనే మరోవైపు రోజుకో హాస్టల్, పాఠశాలలో ఫుడ్ ఫాయిజన్ తో, ఉపాధ్యాయుల ఇబ్బందులతో విద్యార్థులు హాస్పిటల్ పాలవుతునే ఉన్నారు. అయినా అధికారులలో, ప్రభుత్వంలో మార్పులు రావడం లేదని చెప్పకనే చెప్పవచ్చు...ఈ మధ్య కాలంలో కొంతమంది విద్యార్థులు మృతి చెందిన ఘటనలు కోకొల్లలు. అలాంటి ఘటనలో భాగంగానే మొన్న ఫుడ్ పాయిజన్‌తో నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతి ఇందుకు ఉదాహరణ...



### వైద్యులు ఉన్నారా?పాలకులు ఎక్కడ?

నవంబర్ నెల 28న ఫుడ్ పాయిజన్‌తో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం శైలజ విద్యార్థిని చేర్పించిన వాళ్లు సుమారు నెలరోజులు వరకు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందితే అసలు వైద్యులు ఏం చేస్తున్నారు, ఇప్పటివరకు సమాచారం లేదు హాస్టల్ సిబ్బంది హాస్పటల్ సిబ్బంది అమ్ముడుపోయారా? అధికారులు ఉన్నారా లేరా?పాలకులు ఉన్నారో లేదో అనే సందేహం ప్రతి ఒక్కరికి రాక మానదు. ఎందుకంటే ఒక అమ్మాయిని కాపాడుకోలేని వ్యవస్థ ఉండేం లాభం అనేది అటు విద్యార్థి, ప్రజా సంఘాలు, మానవ హక్కుల సంఘాల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### విద్యా శాఖ మంత్రి ఉన్నారా?

విద్యా వ్యవస్థలో ఇంత జరుగుతున్న గానీ నేటికి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక విద్యా శాఖ మంత్రి లేకపోవడమే వీటన్నింటికి కారణం అని ఇటు తల్లిదండ్రులు, అటు విద్యార్థి, ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల శవాలమీద శవ రాజకీయాలు ఇంకా ఎన్ని రోజులని ప్రశ్నిస్తూన్నారు. ఇప్పటికైనా విద్యా శాఖకు ప్రత్యేక మంత్రిని ఇచ్చి వ్యవస్థను కాపాడి, విద్యార్థుల జీవితాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. మరి ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి ఇక..... ఎక్కడ ఏ విద్యార్థికి సమస్యలు ఉన్న బిఆర్ఎస్ నాయకులు ముందుంటారు అని ఆయన తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పున్న నరేందర్ నేత నియామకం



**సంగారెడ్డి జనవరి 02(ప్రజాక్షేత్రం):**

పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గా పున్న నరేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మురళి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నరేందర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. పద్మశాలి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తన కార్యదర్శిగా నియమించిన హరి కిషన్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ ఆసిఫ్



**చేవెళ్ల, జనవరి 02(ప్రజాక్షేత్రం):**

నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు కు బిఆర్ఎస్ యువ నాయకులు మహమ్మద్ ఆసి ఫ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌కు తలసాని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా ఎల్ల ప్పుడూ సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆరోగ్యంగా, ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలని ఆయన అన్నారు. చేవెళ్ల ప్రజలకు కేటీఆర్ సూచన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన చేవెళ్ల ప్రజలకు సూచించారు.

## పెద్దేముల్లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- ముఖ్యఅతిథిగా హాజరైన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



**పెద్దేముల్ జనవరి 2(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల కేంద్రంలోని శంభు లింగేశ్వర ఆలయ ప్రాంగణంలో, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ క్రమంలో వందలాది మంది జనాలు, భక్తుల మధ్యలో దారాసింగ్ కుటుంబ సభ్యులు పంచామృతంతో అభిషేకాలు, అన్ని రకాల పూలతో స్వామివారిని ప్రత్యేక అలంకరించడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి దీవెనలు మెండుగా పొందారు. కాగా అయ్యప్ప స్వామిని పల్లకిలో ఊరేగిస్తూ ఆట పాటలతో అలరింపజేశారు. అనంతరం కార్యక్రమానికి వందలాదిగా తరలి వచ్చిన స్వాములకు, ప్రజలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి





**శంకర్ పల్లి జనవరి 02(ప్రజాక్షేత్రం):**

సంఘ సేవకురాలు, భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జయంతి అయిన జనవరి మూడవ తేదీని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిస్తూ గురువారం ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేయడం సావిత్రిబాయికి అర్పించే నిజమైన నివాళులని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల బాలిక, మహిళల విద్య కొరకు సావిత్రిబాయి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. ఆమె త్యాగ ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాలలో రాణించగలిగి సమసమాజ అభివృద్ధిలో భాగమైనరని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు.

## సీఎంఆర్ కాలేజీలో రెండో రోజూ కొనసాగిన ఉద్రిక్తత

- విద్యార్థి సంఘాల రాకతో ఆందోళన ఉధృతం..
- యాజమాన్యం మొండి వైఖరి..
- కిటికీ మీద ముద్రలు..
- పోలీసుల అదుపులో ఐదుగురు అనుమానితులు..




**మేడ్చల్ జనవరి 02(ప్రజాక్షేత్రం):**

మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బాలికల వసతి గృహం వద్ద రెండో రోజు విద్యార్థినుల ఆందోళన కొనసాగింది. బాత్రూంలో వీడియోలు తీస్తున్నారని మొదటి రోజు బుధవారం అర్ధరాత్రి వరకు విద్యార్థినులు ఆందోళన చేశారు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆందోళన కొనసాగింది. విద్యార్థి సంఘాలు రావడంతో ఆందోళన మరింత ఉధృతమైంది. విద్యార్థి సంఘాల కార్యకర్తలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోగా గోడ దూకి లోనికి వెళ్లడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థినులు తరగతులు బహిష్కరించి అక్కడే బైఠాయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘాలు విద్యార్థినులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నాయి. వార్డెన్ ప్రీతి రెడ్డిని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు.

**యాజమాన్యం మొండివైఖరి..**

విద్యార్థినిలు రెండు రోజులుగా ఆందోళన చేస్తుంటే యాజమాన్యం సకాలంలో స్పందించలేదు. యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థులు మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి చెందినది. మల్లారెడ్డి సోదరుడు గోపాల్ రెడ్డి దీనికి చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆందోళన ఉధృతం కావడంతో గురువారం సాయంత్రం చైర్మన్ గోపాల్ వచ్చి చర్చలు జరిపారు. అయినప్పటికీ విద్యార్థులు శాంతించలేదు. విద్యార్థినుల భద్రత విషయంలో యాజమాన్యం పట్టించుకోలేదని విమర్శలు కూడా ఉన్నాయి. బీహార్ కు చెందిన వంట మనుషులకు బాత్రూం పక్కనే గదులు కేటాయించారు. ఈ విషయమై పలుమార్లు విద్యార్థినులు వార్డెన్, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై యాజమాన్యం పట్టించుకోలేదు. వార్డెన్ ప్రీతిరెడ్డి తమపైనే ఆగ్రహం వ్యక్తం చేశారని విద్యార్థినులు తెలిపారు. ప్రస్తుతం ఆందోళన చేస్తుంటే కాలేజీ సిబ్బంది తమను బెదిరిస్తున్నారని విద్యార్థినిలు తెలిపారు.

**కిటికీ మీద ముద్రలు..**

బాలికల బాత్రూం వద్ద పైన కిటికీ అద్దాల మీద పేరుకుపోయిన దుమ్ము మీద ముద్రలు కనిపిస్తున్నాయి. ఈ ముద్రలో చేతి ముద్రలేనని విద్యార్థినులు వాదిస్తున్నారు. ఫోరెన్సిక్ పరీక్షలో చేతి ముద్రల కాదా అనేది తేలాల్సి ఉంది.

**పోలీసుల అదుపులో ఐదుగురు..**

విద్యార్థినుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు కాలేజీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ సత్యనారాయణ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి కాలేజీకి చేరుకుని పరిశీలించారు. విద్యార్థినిల ఫిర్యాదు మేరకు ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. వీరి వద్ద 11 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వార్డెన్ ప్రీతి రెడ్డిని కూడా విచారించారు.

**సుమోటో గా స్వీకరించిన మహిళ కమిషన్..**

సీఎంఆర్ బాలికల హాస్టల్ ఘటనను తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. మహిళా కమిషన్ సభ్యురాలు పద్మజారమణ హాస్టల్ కు వచ్చి పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడి వివరాలు సేకరించారు. సీఎంఆర్ కాలేజీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని ఆమె తెలిపారు. వీడియో రికార్డింగ్ చేసినట్టు తేలితే యాజమాన్యం మీద కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

**కేసు నమోదు చేసి విచారిస్తున్నాం.. ఏసిపి శ్రీనివాసరెడ్డి**

బాత్రూం వద్ద ఒక వ్యక్తి తాచ్చాడుతున్నట్లు విద్యార్థినులు తెలిపారు, దరఖాస్తు ఇవ్వమని చెప్పాం, విద్యార్థినుల దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నాం, ఫింగర్ ప్రింట్ టీం ను రప్పించాం. ఫింగర్ ప్రింట్స్ కలెక్ట్ చేయించాం. అందులో రెండు చాన్స్ ప్రింట్ వచ్చాయి. ఐదుగురు మీద అనుమానం ఉందని విద్యార్థినులు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాం. నేను కూడా అక్కడ పరిశీలించాను. బాత్రూం పక్కనే రెండు గదులను పనిచేసే వారికి ఇచ్చారు. వారు అక్కడి నుంచి తిరిగి అవకాశం ఉంది. ఫింగర్ ప్రింట్స్ స్కాన్ చేసి బ్యూరోకు పంపాము. అనుమానితుల వద్ద 11 ఫోన్ లో స్వాధీనం చేసుకున్నాము. ఫోన్లను మా సిబ్బంది పరిశీలించారు. అందులో వీడియోలు లేవు. డిలీట్ వీడియోలు క్యాట్ కు పంపి ట్రేస్ చేస్తాం, అని ఏసీపీ శ్రీనివాసరెడ్డి వివరించారు.

## చెరువుల బలోపేతానికి నిధులు మంజూరు

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జనవరి 02(ప్రజాక్షేత్రం):**

వనపర్తి నియోజకవర్గంలోని పెద్ద మందడి మండలంలోని మూడు చెరువులను బలోపేతం చేసేందుకు జీవో 346 ప్రకారం రెండు కోట్ల నలభై మూడు లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. పెద్దమందడి పెద్ద చెరువుకు ఒక కోటి 12 లక్షలు దొడగుంటపల్లి చెరువుకు 76 లక్షలు వెల్టూరు చెరువుకు 66.50 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వంత్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జనవరి 02(ప్రజాక్షేత్రం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురు వారం సీఎం ఛాంబర్లో మర్యాద పూర్వ కంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేసి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి వృద్ధిపై చర్చించారు.

## పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి



**నాంపల్లి జనవరి 2(ప్రజాక్షేత్రం):**

ధరణి పోర్టల్లో పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నాంపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ ఫైల్స్ పరిశీలించారు. టీఎం. 33 మాడ్యూల్లో ఉన్న పార్టిషన్, సక్సేషన్ తదితర భూములకు సంబంధించిన అన్ని కేసులను వేగంగా పరిష్కరించాలన్నారు.

## మాజీ మంత్రి కన్నబాబుకి ముదునూరి శుభాకాంక్షలు...



**శంఖవరం జనవరి 02(ప్రజాక్షేత్రం):**


మాజీ మంత్రివర్యులు కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కురసాల కన్నబాబుని ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ పలు కార్య క్రమాలపై మాట్లాడడం జరిగిందని నియోజకవర్గ వైకాపా నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి నానిపల్లి చంటి, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్




**వికారాబాద్,జనవరి 02 ( ప్రజాక్షేత్రం):**

ఈరోజు వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకన్న,కోట్ పల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ కోట్పల్లి మండల సర్పంచుల సంఘం మాజి అధ్యక్షులు వెంకటేష్,యాదవ్, మోమిన్ పేట్ మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కోట్ పల్లి మండల యువజన విభాగం అధ్యక్షులు కొండల్ రెడ్డి, నాయకులు తొర్మామిడి అచ్చుత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




- సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటన
- ప్రతి ఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం
- జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు

**హైదరాబాద్ జనవరి 02(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది.

ప్రతి సంవత్సరం జనవరి 3న 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం' నిర్వ హించాలని తెలంగాణ ప్రభుత్వం జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడంపై తెలంగాణ ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ హర్షం వ్యక్తం చేసింది.

## తమిళనాడు సరిహద్దు గ్రామాల్లో జల్లికట్టు



- సంక్రాంతికి ముందే మొదలైన సందడి

**చిత్తూరు,ప్రజాక్షేత్రం:**

తమిళనాడు సంస్కృతి పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ కు పాకుతుంది. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు ముందు తమిళరాడెలో జల్లికట్టు పోటీలు నిర్వహిస్తారు. అయితే ప్రతి ఏడాది ఈ పోటీల చుట్టూ వివాదం జరుగుతుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జల్లికట్టు సంబరాలు ప్రారంభం అయ్యాయి. ఈ సంబరాలు నెల రోజుల పాటు రోజుకో గ్రామంలో జరగనున్నాయి. ఈ సంబరాలకు నిర్వాహకులతో పాటు స్థానిక అధికారులు, పోలీసులు, ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు .తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొత్తశానంబట్లలో పశువుల పండుగ(జల్లికట్టు) నిర్వహించారు. పరిసరాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పశువులను తీసుకొచ్చారు. వీటికి కొమ్ములు చెలిగి, రంగులు వేసి కొప్పులను తొడిగారు. నాయకులు, సినీనటులు, దేవుళ్ల ఫొటోలతో అలంకరించారు. రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలతో పాటు, నగదు, దుస్తుల, విలువైన వస్తు సామగ్రిని కట్టారు. గ్రామ నడివీధిలో పశువులను గుంపులుగా వదిలారు. వేలాది మంది యువకులు అలలె అవతల నిలబడ్డారు. కోడెగిత్తల ను నిలువరించేందుకు పోటీపడ్డారు. చెక్కపలకలను చేజిక్కించుకోవడంలో యువకుల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. కొందరు కింద పడటంతో పదిమందికిపైగా తీవ్రగా యాలు కాగా.. . మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. చెక్క పలకలను చేజిక్కించుకున్న యువకులు ఉత్సహంగా కేరింతలు కొట్టారు. పశువుల పండగను తిలకించడానికి వచ్చిన వారందరికీ గ్రామస్తులు భోజనం, తాగునీటి సౌకర్యం కల్పించారు...

## ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు



**సూర్యాపేట,ప్రజాక్షేత్రం:**

సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్ఎంకే బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబునాయుడు

- వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి




**అమరావతి,ప్రజాక్షేత్రం:**

ఏపీలో ఏడు నెలల చంద్ర బాబు పాలన ప్రజలనుఏడి పించే పాలనగా కొన సాగింద ని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపిం చారు. విశాఖలో ఆమె మీడియా తో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్ర బాబు ప్రజల కిచ్చిన హామీ ల్లో ఏ ఒక్కటి నెరవేర్చ కపోవడంతో 2024 వెన్ను పోటు నామ సంవత్సరం గా మిగులు పోతుం దని పేర్కొన్నా రు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. 50 శాతానికి పైగా ఉన్న మహిళలను నట్టేట ముంచారని అన్నారు. దేశంలోనే ముఖ్య మంత్రుల్లో అత్యంత సంపన్నుడి జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్న చంద్ర బాబు పాలనలో మాత్రం వెనుకంజలో ఉన్నార ని విమర్శించారు. కూటమి నాయకుల మోసాలకు రాష్ట్ర ప్రజలు బలయ్యా రని వెల్లడించారు. ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు రాష్ట్రంలో ఏ మేరకు అమలవుతున్నాయో చర్చకు తాను సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గజని పాలన కొనసా గుతుందని, నారావారి నరక పాలన చూస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం, అమ్మ ఒడి, ఫ్రీ బస్సు, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు.




శుక్రవారం 03 జనవరి 2024


ప్రజా క్షేత్రం

# బ్లాక్ డ్రెస్‌లో మెరిసిన అందం




యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తండ్రి పేరును ఎప్పుడూ వాడుకోకుండా సినిమా ఇండస్ట్రీలో ఎదిగేందుకు ప్రయత్నించింది. మొదటి నుంచి కమల్ కూతురు అని కాకుండా తన నటన గురించి, తన ప్రత్యేకతల గురించి మాట్లాడుకోవాలని తాపత్రయ పడింది. మొదటి సినిమా ఆ తర్వాత నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరచినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ప్రయత్నాలు చేసింది. పవన్ కళ్యాణ్‌తో ఈమె నటించిన గబ్బర్ సింగ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. అదే స్థాయిలో సినిమాతో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. గబ్బర్ సింగ్ తర్వాత శృతి హాసన్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. టాలీవుడ్‌లో మొదటి హిట్ కొట్టిన ముద్దుగుమ్మ శృతి హాసన్‌కి బాలీవుడ్‌లోనూ మంచి ఆఫర్లు దక్కాయి. పాన్ ఇండియా స్థాయిలో అన్ని భాషల సినిమాల్లోనూ నటిస్తూ దూసుకు పోతుంది. తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ భాషల సినిమాల్లో కనిపిస్తూ అన్ని భాషల ప్రేక్షకుల అభిమానంను సొంతం చేసుకుంది. ఛాలెంజింగ్ పాత్రలను చేసేందుకు ఆసక్తి చూపించే శృతి హాసన్ చివరకు ఐటెం సాంగ్స్‌కి సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉంటుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసిన ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటుంది. దాదాపు 25 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శృతి హాసన్ ఆకట్టుకునే అందంతో ఉన్నఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి లైఫ్ స్టైల్ రిపోర్టర్ మ్యాగజైన్ కవర్ పేజ్ పై కన్నుల విందు చేసింది. ఎప్పుడూ విభిన్నంగా కనిపించేందుకు ప్రయత్నించే శృతి హాసన్ ఈసారి అంతకు మించి అన్నట్లుగా బ్లాక్ డ్రెస్‌లో చాలా కాన్ఫిడెంట్‌గా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఆకట్టుకుంది. ఈ స్థాయి అందం హాలీవుడ్ రేంజ్ అందం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఫోటోలను తెగ లైక్ చేస్తున్నారు. సలార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు సలార్ 2 లోనూ కీలక పాత్రలో కనిపించ బోతుంది. సలార్ 2 సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తి అయ్యింది. బ్యాలన్స్ వర్క్‌ను వచ్చే ఏడాదిలో షూట్ చేసి సినిమాను 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని మేకర్స్ అంటు న్నారు. సలార్ 2 సిని మా షూటింగ్ కోసం ప్రభాస్ ఎప్పటి నుంచి డేట్లు ఇస్తాడు అనే ది చూడాలి. సలార్ 2 మాత్రమే కాకుండా పలు హిందీ సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌ల్లో తెలుగు, తమిళ్ చిత్రాల్లోనే ఈ అమ్మడు వచ్చే ఏడాది నటించ బోతుంది. ఇక ఇలాంటి అంద మైన ఫోటో షూట్స్, కవర్ స్టిల్స్‌తో సోషల్ మీడి యాను షేక్ చేస్తూనే ఉండబోతుంది.

# పెళ్లి చేసుకున్న పుట్టబుమ్మ సింగర్




బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకొచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

# బాలయ్య కొత్త పాట రిలీజ్



సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.

# ధనుష్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ విడుదల



గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.

# వెంకటేష్ బాలీవుడ్ హీరోలా ఊపేస్తున్నాడు!

సినిమా ప్రచార కార్యక్రమాల్లో బాలీవుడ్ స్టార్ హీరోలు ఎంత ఉత్సాహంగా కనిపిస్తారో చెప్పాల్సిన పనిలేదు. అభిమానులతో ఇంటరాక్షన్ అయినా...టీవీ షోల్లో అయినా వాళ్లతో మమేకవ్వడం అన్నది వాళ్లకు మాత్రమే తెలిసిన టెక్నిక్. సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్, అమీర్ ఖాన్, హృతిక్ రోషన్ ఇలా స్టార్ హీరోల నుంచి తర్వాత తరం హీరోల వరకూ ఎవరైనా సరే తమ సినిమా రిలీజ్ అవుతుందంటే? ఎంతో ఉత్సాహంగా కనిపిస్తారు. అభిమానులతో కలిసి డాన్సులు వేస్తారు. గ్రూప్ డాన్సర్స్ అభిమానంతో పిలిస్తే కాదనకుండా స్టేజ్ మీదకు వెళ్లి డాన్సులు చేస్తుంటారు. ఇక టీవీ షోల్లో హోస్ట్ లతో కలిసిపోవడం అన్నది వాళ్లకే చెల్లింది. బాలీవుడ్ హీరోల్లో ఈ కల్చర్ చాలా కాలంగానే ఉంది. సూపర్ స్టార్ అనే భావన ఎక్కడా చూపించరు. ఎంతో ఓపెన్ గా మాట్లాడుతారు. అంతే ఓపెన్ గానూ వ్యవహరిస్తారు. అయితే టాలీవుడ్ హీరోల్లో ఈ కల్చర్ లేదు. ఈవెంట్ కు వచ్చారంటే ఒక్కొక్కరు ఒక్కో రేంజ్ ఫీలవుతుంటారు. తమ సినిమా ప్రమోషన్ అయినా వేదికపై తమ సినిమాకి తామే చీఫ్ గెస్ట్ లు గా కనిపిస్తుంటారు. అయితే మునుపటితో పొలిస్తే ఈ మధ్య కాలంలో కొందరి హీరోల్లో మార్పు వచ్చింది. అందులో విక్టరీ వెంకటేష్ ముందున్నారు. ఒకప్పుడు వెంకటేష్ మీడియాలో పెద్దగా కనిపించేవారు. సినిమా రిలీజ్ వారం రోజుల ముందు మాత్రమే కనిపించేవారు. కానీ తాజాగా వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్ చేస్తున్న తీరు చూస్తుంటే ఎంతో ముచ్చటేస్తుంది. తానో పెద్ద హీరో అన్న విషయాన్ని పక్కనబెట్టి టీమ్ అందరితో ఎంతో చలాకీగా కనిపిస్తున్నారు. వాళ్లతో కలిసి డాన్సులు చేస్తున్నారు. జోకులు వేస్తున్నారు. అభిమానులతో ఎంతో ఓపెన్ గా మాట్లాడుతున్నారు. యువతకి సందేశం ఇస్తున్నారు. తనలో ఆద్యాత్మిక చింతనని బయట పెడుతున్నారు. ఇక నటసింహ బాలకృష్ణ ఆహా వేదకగా అంతే ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున కూడా అంతే సరదాగా ఇంటరాక్ట్ అవుతున్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330